మాతృభూమి శ్రేయస్సు కోసం పనిచేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులే

- ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజల కోసం పోరాడుతూ అమరవీరులైన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత, మాతృభూమి శ్రేయస్సు పనిచేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులు అని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో శాసన సభాపతి తమ్మినేని సీతారాం, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, ఎస్పీ రాధికతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఈ రోజు జరుపుకుంటున్న పోలీసు అమరవీరుల దినోత్సవంగా ద్వారా మన చాలా తెలుసుకోవలసి ఉందన్నారు. వివిధ రకాల నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. నేరాలు నివారణకు స్వీయ నియంత్రణ చాల అవసరం ఉందని అన్నారు. మనం దేశంలో జరుగుతున్న ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, కరోనా కష్ట కాలంలో వారు అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. పోలీసు లేకపోతే సంఘం లేదు, పోలీసుల విధినిర్వహణ వలన సమాజ మనుగడ సులభతరం అవుతుందన్నారు. సమాజ రక్షణ, భద్రత కోసం పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అమరవీరుల కుటుంభాలకు శాసన సభాపతిగా ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. నేరం ఏ స్థాయి లో ఉన్న, నేరం చేసే వ్యక్తి ఏ స్థాయి లో ఉన్న వారిపై చర్యలు చేపట్టాలని అందులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ముందంజలో ఉన్నారని కొనియాడారు. ప్రస్తుత చట్టాల్లో చాల మార్పులు వచ్చాయి అని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసు యంత్రాగానికి సహకరించాలన్నారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పోలీసు సేవలు అభినందనీయమన్నారు. దేశ చరిత్రలో పోలీసు సంస్మరణ దినం విశిష్ట దినంగా భావిస్తున్నామన్నారు. ఆపద సమయంలో వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నవారు ఒక్క సైనికులు పోలీసులే అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవంగా సందర్భంగా దేశంకోసం, రాష్ట్రం కోసం, ప్రజలకోసం ప్రాణలర్పించిన వారికి నివాళులర్పించారు. ఎస్పీ రాధిక మాట్లాడుతూ విధి నిర్వహనే పరమావదిగా భావిస్తాం మేము అని అన్నారు. 1958 అక్టోబర్ 21న భారత చైనా సరిహద్దుల్లో దేశంకోసం తమ ప్రాణాలర్పించిన ఆశువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ పోలీసుల అమరవీరుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జరుపుకోవడం జరుగుతుందన్నారు. సహచర పోలీసులు, అధికారులు చేసిన త్యాగాలను స్మరించుకునేందుకు భావోద్వేగ దినంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతాన్నామని ఎస్పీ తెలిపారు. అనంతరం... జిల్లా పోలీసు శాఖ రూపొందించిన అమర వీరుల గ్రంథంలో దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన 188 అమర వీరుల పేర్లను పుస్తకాన్ని శాసన శభాపతి ఎస్ పికి అందజేశారు. ఇందులో మన రాష్ట్రం నుంచి అమర వీరులు ఒక్కరు ఉన్నారు. అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరావు దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన 188 పేర్లు చదివి వినిపించారు. విధినిర్వహణలో అమరులైన ఎస్.బంగారు నాయుడు, ఏ.పాపారావు, ఎం.నరేంద్ర దాస్, ఎం.వెంకటరమణ,పి కృష్ణమూర్తి అను పోలీసు ఉద్యోగిలు త్యాగాలు ప్రతిఫలం గుర్తుగా వారి కుటుంబాలకు ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, జాయింట్ కలెక్టర్ నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, సెబ్ ఎస్‌పిఎస్‌వి మణిఖంట, అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరావు, డీఎస్పీ వై శృతి, డి. బాలేచంద్రా రెడ్డి, జి. నాగేశ్వర రెడి, బాలరాజు, అమరవీరుల కుటుంబా సభ్యులు, సీఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- ఆర్థిక బకాయిలు చెల్లించకుంటే అధికారం కోల్పోతారు
- ఎస్టీ యూ ఆధ్వర్యం లో కలెక్టరేట్ వద్ద ఆక్రందన దీక్ష

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లు చెల్లించకుంటే ఈ ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయినట్లేనని,ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి ఉపాధ్యాయులకు సవాలక్ష కారణాలు ఉన్నాయని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకరరావు విమర్శించారు. ఎస్టీయూ పిలుపుమేరకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాలలో ఆక్రందన దీక్షలు పేరిట నిరసన కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ దీక్షా శిబిరానికి జిల్లా అధ్యక్షులు పడాల తమ్మినాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండు లక్షల మంది ఉపాధ్యాయుల ఆర్థిక సెలవు బకాయిలు ఎనిమిది వందల కోట్లు, భవిష్య నిధి బకాయిలు, జీవిత బీమా బకాయిలు, కరువు బత్యం బకాయిలు, 11వ పిఆర్సి బకాయిలు మొత్తం కలిపి సుమారు 30 వేల కోట్లు ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తార ని ప్రశ్నించారు. పడాలతమ్మినాయుడు మాట్లాడుతూ ఆర్థిక బకాయిల చెల్లింపు పై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణ సెప్టెంబర్ నెలాఖరులోగా చెల్లిస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సన్యాసిరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా మంజూరు చేయలేదని, ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ఉన్న ఉపాధ్యాయ పోస్టులను జీవో నెంబర్ 117 పేరుతో రద్దు చేస్తూ, 3,4,5 తరగతులను విలీనం చేసి, ఈ విద్యా సంవత్సరంలో అకాడమీ కరికులం ప్రయోగాలతో కొంతకాలం బై జ్యూస్, మరికొంత కాలం సీబీఎస్ఈ, ఇటీవల టోఫెల్, ఐబి తదితర ప్రయోగాలతో పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని విమర్శించారు. జిల్లా ఉపాధ్యక్షులు చింతాడ సూర్యరావు మాట్లాడుతూ, 117 ఉత్తర్వుల ఫలితంగా ప్రభుత్వ లెక్కల ప్రకారమే మూడు లక్షల 80 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు వదిలివేసి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీసీఎస్ఈఏ నాయకులు కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి 2019లో ఇచ్చినటువంటి ఎన్నికల హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ. ఎన్నికల మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానం చేర్చి తీరా అధికారంలోకి వచ్చాక జిపిఎస్ పేరుతో ఉపాధ్యాయులను ఉద్యోగులను మోసం చేయడం సమంజసం కాదన్నారు. పంచాయతీ రాజ్ సంఘం జిల్లా నాయకులు కిల్లారి నారాయణరావు మాట్లాడుతూ ఈ దేశంలో రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ,ఛత్తీస్గడ్, పంజాబ్ ,కర్ణాటక తదితర రాష్ట్రాలలో పాత పెన్షన్ అమలు చేయగా లేనిది ఈ రాష్ట్రంలో అమలు చేస్తే వచ్చే నష్టమేమిటో ఈ ప్రభుత్వం 13 లక్షల మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు వారి కుటుంబాలు మొత్తం కలిపి 70లక్షల మంది ఓటర్లకు పౌర సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్‌పేట ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, గార మండల అధ్యక్షులు మొయ్యి తేజేశ్వరరావు, యూనియన్ నాయకులు వై వీ ఎన్ రాజు, బొడ్డిపల్లి సత్యనారాయణ, బలగ శ్రీనివాసరావు, పైడి జనార్ధన్ రావు, గురుగుబెల్లి నరేష్, సత్యం కురిటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భుహక్కు పత్రాలపై ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్న బుహక్కుపత్రాలపై జగన్నాధపురం పంచాయతీలో సర్పంచ్ జోగి రాములమ్మ అధ్యక్షతన ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత బుహక్కు పత్రాలను ఇస్తున్నారని, రైతులందరూ వినియోగించుకోవాలని సర్పంచ్ రాములమ్మ కోరారు. అలాగే రైతులకు పత్రాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, అధికారులు పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విస్తృత సమావేశానికి కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : మంగళగిరిలో శనివారం తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధ్వర్యంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పాతపట్నం ఆపార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ హాజరైనారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ అనంతర పరిణామాలు, అగిన లోకేష్ యువగలం పాదయాత్ర, బాబు షురిటీ భవిష్యత్‌కు గ్యేరెంట్. కార్యక్రమాలు, బాబు అరెస్ట్ నేపథ్యంలో ఇంతవరకు చేపట్టిన నిరసన కార్యక్రమాలపై భువనేశ్వరి అధ్వర్యంలో నూతనంగా చేపట్టవలసి ఉన్న నిజం గెలవాలి తదితర అంశాలపై ఈవిస్తృత సమావేశంలో పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, పెద్దలు మాట్లాడారని ఇక్కడ మీడియాకు ఫోన్‌లో మాజీ ఎమ్మెల్యే కలమట తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో బస్టాండ్లో నెలకొల్పిన దుర్గాదేవి మందిరంలో శుక్రవారం పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామ పురోహితులు బూరాడ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వైశ్య కులానికి చెందిన మహిళలు, సత్య సాయిబాబా భజన బృందం మహిళలు తోపాటు, భవాని భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా గుర్తించి రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-గార: అన్నీ ఉండి అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది శ్రీకాకుళం రైతుల పరిస్థితి ఉందని, జిల్లాలో సాగునీటికి కొరతలేదు. వంశధార,తోటపల్లి మడ్డువలస రిజర్వాయర్ కాలువలు ఉన్నప్పటికీ ఆయికట్టు భూములకు సాగునీరు అందక వేలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు నేలపాలు అవుతున్నాయని, రైతులు మఱ్ఱో మంటున్న జల వనరుల శాఖ అధికారులుకు పట్టడం లేదు. జిల్లాలో ఉన్న స్పీకర్, మంత్రులకు కనీసం రైతుల పడుతున్న నీటి కష్టాలు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, అదే జరిగుంటే ప్రభుత్వం నుంచి కాలవల లో ఉన్న పూడికలు తీయించి కాలువలలో ద్వారా సాగు మీరు కల్పించాల్సిన బాధ్యత లేదా అని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రశ్నించారు. వంశధార కాలువ పరిధిలో గల గార మండలం కళింగపట్నం పంచాయతీ తనసాయిపేట గ్రామంలో ఎండిపోయిన వరి పంటను ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, రైతు సంఘం జిల్లా కన్వీనర్ గుడ్ల రామకృష్ణ, చింతు ఎర్రయ్య, కింజరాపు ఆదినారాయణ, తదితరులతో కూడిన ప్రతినిధులు వంశధార కాలువ పరిధిలోగల గార మండలం కళింగపట్నం పంచాయతీ పరిధిలో గల తన్‌సాహేబ్‌ట గ్రామం వద్ద ఎండిపోతున్న పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి వనరులకు కొదవలేదు కానీ పాలకుల చిత్తశుద్ధి లేకపోవడమే కాలువలో సాగునీరు రావడానికి ఉన్న అడ్డంకులను తొలగించకపోవడం కావలసిన నిధులను విడుదల చేయకపోవడం దీనికి కారణమన్నారు. ప్రజాప్రతినిధులకు మంత్రులకు రైతులకన్నా పథకాలే ముఖ్యమని వాటి ప్రచారంలోనే తేలుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ జిల్లా మంత్రులది ప్రజాప్రతినిధులు దీనికి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిచయం జరిపించి జరిగిన నష్టాన్ని అంచనాలు వేసి కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అనపాన గంగమ్మ, కిలుగు రామయ్య తదితరులు ఉన్నారు.

పరాధీనమవుతున్న ఉత్తరాంధ్ర

- స్టీల్‌ప్లాంట్ అమ్మకం యత్నమే బలమైన సంకేతం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఉద్ఘాటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : త్యాగాల పునాదుల పైన నిర్మించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం, ఉత్తరాంధ్రను ఏకంగా ఇతరులకు అమ్మకానికి పెట్టడమేనని వివిధ పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, బిజెపి మినహా అన్ని పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 32మంది విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగిన ఉద్యమంలో ప్రాణాల కోల్పోయారని చెప్పారు. కాంగ్రెసు మినహా, దాదాపు అన్ని పార్టీల వారు చట్టసభల పదవులకు రాజీనామా చేశారని గుర్తు చేశారు. వేలాదిమంది ఇళ్లను, భూములను స్టీల్ ప్లాంట్ కు స్వచ్ఛందంగా అప్పగించారని చెప్పారు. బలిదానాలకు, త్యాగాలకు విలువ ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తన కొమ్ము కాసే కార్పొరేట్ కంపెనీల కోసం స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి ప్రయత్నించడం జాతి ప్రయోజనాలను బలి తీసుకోవడమేనని విమర్శించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విశాఖ స్టీల్ ని, నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించాయని ఆరోపించారు. అఖిలభారత యువజన సమాఖ్య, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, అరసం జిల్లా అధ్యక్షులు నల్లి ధర్మారావు, రైతు సంఘం నాయకులు బుడితి అప్పలనాయుడు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొజ్జాడ. యుగంధర్, ఆర్. సురేష్, అనపాన షణ్ముఖరావు, బుక్కా యుగంధర్, గొలివి నాయుడు, నీలవేణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందక రైతులు అవస్థలు

బైరిదేశి గెడ్డకు నీరు విడుదల చేయని అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: అసలే వర్షాభావ పరిస్థితులు, దీనికి తోడు నదిలో నీరు ఉన్నప్పటికీ అధికారులు బైరిదేశి గెడ్డకు నీరు విడుదల చేయకపోవడంతో సాగునీరందక రైతులు అవస్థలు పడుతున్నారని టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. రూరల్ మండపంలోని పొన్నాం వద్ద బైరిదేశిగెడ్డను టీడీపీ యువ నాయకులు, శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తోందని, సాగునీరందక వేలాది ఎకరాల పంటలు ఎండిపోయి బీడుభూములుగా మారుతున్నాయని తెలిపారు. వంశధార నదిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ అధికారులు వేలాది క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వధాగా వదిలి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సాగునీరు లేక పంటలు పండక రైతన్నలు కుటుంబాలతో సహా తీవ్ర ఆవేదనకు గురవుతున్నా రని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు గతంలో ఈ ప్రాంతంలో పర్యటించా రని, అయినప్పటికీ రైతుల సమస్యలు పరిష్కా రంలో చొరవ చూపలేదన్నారు. రైతులు పడుతున్న కష్టాలపై అధికారులకు మంత్రికి చీమకుట్టినట్టు కూడా లేదని పేర్కొన్నారు. వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా పోతుంటే నీతిపారుదల శాఖ మంత్రిగా చెప్పుకునే మల్లెపూల మంత్రి అంబటి రాంబాబు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వేలాది ఎకరాల్లో పంటలకు సాగునీరందక ముందస్తుగా కానరాని ప్రణాళికలతో రైతుల్ని కరువు ముంగిట కన్నీటి వేదన మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగునీటి కోసం కాలువల వెంబడి కాపలా కాస్తున్నారని పేర్కొన్నారు. మంత్రులు వాస్తవాలు మరిచి రైతులను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. భైరి దేశి గెడ్డ ఓపెన్ హెడ్ ఛానల్ దగ్గర నీటిని అడ్డుకట్టవచ్చు కానీ ఇసుకదందా ఆగిపోతుందని నీటిని ఆపడంలేదు వచ్చిన నీరుకూడా పారటం లేదు యందుకంటే గుర్రపుడెక్క పేరుకుపోయింది దీనిని తొలగించాలి. ఈ కాలువ వెలుతున్న పరిసర ప్రాంతాల్లో అంబలివలస, తగుళ్ళ పేట, గార, కొర్ని, కొర్లం, తొంనగి, వామరవిల్లి, కళింగపట్నం మీదుగా వెలుతున్న గ్రామాల రైతులతో కలిసి కాలువను పరిశీ లించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బైరిదేశి గెడ్డకు సాగునీరందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేకుంటే రైతులతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ముకళ్ళ శ్రీను, శాలిహుండం సర్పంచ్ కొంక్యాన అధినారాయణ, మండల తెలుగు యువత ప్రెసిడెంట్ గురువు లక్ష్మణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కంచు దశరథ, గార మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణ మూర్తి, భైరి మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, భైరి వానిపేట సర్పంచ్ భైరి నరేష్, తండెం వలస మాజీ ఎంపిటిసి అంబటి వైకుంఠం, మజి ఎంపిటిసి ఎందు అమ్మన్నరావు, సానివాడ సర్పంచ్ రుప్పా రమణ మూర్తి, నియోజక వర్గం తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, మాజీ సర్పంచ్ పంచి రెడ్డి అప్పలనాయుడు, అలికాం ఎంపీటీసీ వాడాడ నాగేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, సింగుపురం ఎంపిటిసి పంగ సత్యనారాయణ, తులుగు మాజీ సర్పంచ్ కొయ్యాన జగదీష్, గురువు నర్సంగ్ రావు, మాజీ పిహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగపు ప్రభాకర్, చెన్న రమణ, నీలం శెట్టి తమ్మయ, మల్ల రమణయ్య, కోయ్యాణ దేవి, కర్రి అది నారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బడ్గల వెంకటప్పరావు, రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దాతల స్థలం కబ్జాకు యత్నం....?

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ భూ కబ్జాలకు చిరునామా గా మారింది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టే చందంగా కొంత మంది అధికార పార్టీ చోట నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు తేడా లేకుండా ఆక్రమించుకుంటురన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అన్నపూర్ణ థియేటర్ సమీపంలో గల గణపతి ఆలయం పక్కన ప్రైవేటు స్థలాన్ని కొంత మంది ఆక్రమించేందుకు నిర్మాణాలు చేపట్టారు. దీంతో స్థలాన్ని నిర్మాణం వివాదమైంది. నిర్మాణ దారులను స్థల యజమాని, వైశ్య సంఘం నాయకులు నిలదీశారు. అక్రమణ విషయమై నియోజకవర్గం అధికార పార్టీ కీలక నేత దృష్టికి తీసుకువెళ్లారు. స్థల ఆక్రమణ పై కీలక నేత మౌనం వహించడంతో పిర్యాదు చేసేందుకు వెళ్ళిన స్థల యజమాని, వైశ్య సంఘం నాయకులు వెనుదిరిగి మున్సిపాలిటీ కీలక నేత దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందించి మున్సిపాలిటీ సిబ్బందిని నిర్మాణ పనుల వద్దకు పంపించి తొలగించేందుకు సిద్ధమయ్యారు. దీంతో భూ ఆక్రమణ వివాదం రసవత్తరంగా మారింది. ఇదిలా ఉండగా ఆ ప్రాంతంలో కాశీబుగ్గకు చెందిన ప్రముఖ వైద్యులు నూతనంగా ఆసుపత్రి నిర్మాణానికి స్థలం కొనుగోలు చేశారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు సిద్దం అవుతున్నారని విషయం తెలుసుకున్న అధికార పార్టీ చోటా నాయకులు ముందుస్తుగా ఆ స్థలంపై కన్నేశారని తెలుస్తోంది. ఆ ప్రాంతంలో నిర్మాణం చేపడితే భవిష్యత్తులో స్థలంతో పాటు నిర్మాణానికి విలువ పెరుగుతుందని ఉద్దేశంతో ఈ ఆక్రమణకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే అక్రమ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులు తొలగిస్తారా...? లేదా..? లేకపోతే అక్రమ నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగుతాయా...? వేచి చూడాల్సి ఉంది.

జిల్లాస్థాయిలో సత్తా చాటిన కొత్తపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర-మందస : దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడులో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్, ప్రతిభ పరీక్షల్లో కొత్తపల్లి విద్యార్థులు ప్రథమ స్థానం పొంది తమ సత్తాను చాటారు. అలాగే పలాస మండలం రంగోయిలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షల్లో ద్వితీయ స్థానం సాధించడంతో శనివారం పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, సర్పంచ్ సేనాపతి దివ్యలు వారిని అభినందించారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలకు వరుస విజయాలను అందిస్తున్న విద్యార్థులు టి.జీవన్‌సింగ్, ఎస్.గణేష్, వై.హారిక, పి.కీర్తన, ఎన్.భర్గవిలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ టి.జ్యోతి, ఉపాధ్యాయులు భీమారావు, లక్ష్మణరావు, కిరణ్‌కుమార్, అబ్రహం, రాంబాబు, చిత్రసేన్, జి.గోపాలక్రిష్ణ, ఎం.యుగంధర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి స్నేహం సంఘీభావమే యువతకు సోపనాలు

విశాలాంధ్ర-పొందూరు : నేటి తరం యువతరానికి విద్యతో పాటు క్రమ శిక్షణ, శాంతి, స్నేహం, సంఘీభావమే యువతకు సోపానాలని నేషనల్ డైరెక్టర్ రజిత్ కుమార్ ఫాణి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మండలం లోలుగు ఉపహర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేసర సెలవులు సందర్భంగా రెండు రోజులుగా జరుపుకుంటున్న యువ సమావేశంలో పాల్గొని పైవిధంగా అన్నారు. విద్యాలో చక్కనైన టాలెంట్ చూపించి ఉన్నత శిఖరానికి అధిరో హించేలా ఉండాలన్నారు. విద్యా దశలో యువత పెడదారి పడితే జీవితం అందకారమేనని హెచ్చరించారు. యువతశాన్మార్గంలో ప్రయాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టాలని అయన కోరారు. చేడు వేశానాలకు దూరంగా, మంచి భవిష్యత్ ఉన్న బాటలో అడుగులు వేయాలన్నారు.ఈకార్యక్రమంలో వైజాగ్, లోలుగు, పార్వతీపురం ప్రాజెక్టుతోపాటు ఉపహర్ ఏరియా మేనేజర్ బి ఎం పాల్, కోఆర్డినేటర్ ఏ సు దాస్, మ్యూనిటీ పేసిలీటర్స్ లోపేంటి అప్పారావు, బెంజిమెన్ లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలు

ఘనంగా నిర్వహించేందుకు సంసిద్ధమైన జిల్లా పోలీసుశాఖ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ ప్రతీఏటా నిర్వహించే పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలు శనివారం నుండి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ జి. ఆర్ రాధిక ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది త్యాగాలను గుర్తు చేసుకుంటు ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. 21వ తేదీ నుండీ 31వరకు జిల్లా వ్యాప్తంగా ఈ స్మారకోత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 21న అమరవీరుల సంస్మరణ దినం పోలీసు అమరులకు నివాళులు, శ్రద్ధాంజలి. శనివారం ఉదయం స్థానిక పోలీసు కార్యా లయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆధ్వర్యంలో, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈనెల 22 నుంచి 31 వరకు ఎచ్చెర్లలోని పోలీసు కళ్యాణమండపంలో పోలీసులు ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన చేయనున్నారు.

తెల్ల దోమ వాళ్ళ నష్టపోయిన వరి రైతులకు పరిహారం ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: జిల్లాలో తెల్ల దోమ సోకడం వేలాది ఎకరాలలో సాంబ మసూరి, స్వర్ణ, 1060 రకం వరి పంట పూర్తిగా చచ్చిపోతుందని, జిల్లాలో వేలాది ఎకరాల్లో ఇదే పరిస్థితిపై తక్షణమే నిపుణులనులను రప్పించి వారి సూచనలను నివారణ చర్యలను ఇప్పటికే చేపట్టి, జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి నష్ట పరిహారం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, రైతు సంఘం జిల్లా కన్వీనర్ గుడ్ల రామ కృష్ణ, చింతు ఎర్రయ్య, కింజరాపు ఆదినారాయణ, తది తరులు దోమ సోకిన పంటలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టిన పెట్టుబడులన్నీ దోమ పాలు అయ్యాయని ఎన్నో రకాల మందులు పిచ్చికారి చేసిన దోమపోటు ఉధృతం అవుతుంది కానీ తగ్గడం లేదని, రోజురోజుకీ పంట మరింత కుచించకపోతుందని రైతులు ఉసురు మంటున్నారని అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి జరిగిన నష్టాన్ని అంచనాలు వేసి కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. వీరి వెంట అనపాన గంగమ్మ, కిలుగు రామయ్య తదితరులు ఉన్నారు.

ఎస్పీ నాయుడు సేవలు చిరస్మరణీయం

కొనియాడిన మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని, పలువురు వక్తలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నిరుపేదల వైద్యునిగా డాక్టర్. ఎస్.పి.నాయుడు సేవలు చిరస్మరణీయ మని, జిల్లాకు మరిచిపోలేని సేవలు చేశారని, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మానతోపాటు, రాష్ట్ర స్పీకర్ తమ్మినేని అన్నారు. జర్నలిస్ట్ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్.పి నాయుడు మొదటి వర్ధంతి సందర్భంగా ఎస్ కన్వెక్షన్ సమీపంలో ఎస్.పి.నాయుడు విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుపాటు వైద్య వృత్తిలో ఉంటూ మారుమూల ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలందించారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు సతీమణి సత్యవతి ఎస్.పి నాయుడు, కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలను నిర్వహించటం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా ఎస్.పి నాయుడు పేరిట బస్ షెల్టర్ ను మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, జెడ్పి చైర్పెర్సన్ పిరియా విజయసాయి రాజ్, మాజీ మంత్రి గుండా అప్పలసూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఏం.వి పద్మావతి తదితరులు ఎస్.పి నాయుడు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి నాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైపెర్సన్ సత్యవతి ఎస్.పి నాయుడు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

పేదలకు వరం... జగనన్న సురక్ష : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోగల విశ్వనాథపురం గ్రామ సచివా లయ అవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం వల్ల ప్రజల్లో పలు రకాల రుగ్మతలు తలెత్తుఉన్నాయన్నారు. అందుకు తగినట్లుగానే వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రజలవద్దకే వైద్యం తీసుకు వచ్చారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తిలారు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యరాలు డాక్టర్లు డి. నీరజ, మనీష, ప్రీతి, జోత్న, సురేష్, నితీష్‌కుమార్‌లు 351 మంది పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్ధార్ ఆర్.మధు, ఈవోపీఆర్డీ బొడ్డేపల్లి రామారావు, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, నాయకుడు పేడాడ వెంకటరావు, దుంగ శిమ్మన్న సర్పంచ్ ప్రభావతి, ఎంపీటీసీ దామోదర్, సింహాచలం, నిమ్మయ్య, కమలాకర్, ఐసిడిఎస్ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అరాచక వాదులను ప్రజలే గుణపాఠం చెప్పాలి

సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకులు కొండన్న

విశాలాంధ్ర-పలాస : విప్లవ ఉద్యమంలో చీలికల వలన అవకాశవాదులు ఆరాచక వాదులు నిర్మాణ రహిత్యానికి పాల్పడే వారు నేడు విప్లవ నిర్మాణాల్లో అవాంఛనీయంగా మనగలుగు తున్నారని, అయితే ఇలాంటి వారిని ప్రజలు ఒక కంట కనిపెడుతూ తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు కొండన్న, జిల్లా కార్యదర్శి తాడ్ర ప్రకాష్‌లు అన్నారు. శనివారం పలాస మండలం బొడ్డపాడులో అమరవీరుల స్మారక భవనం వద్ద ఇటీవల రాజీనామ చేసిన చంద్రన్న వర్గం న్యూడెమాక్రసీ పార్టీ నుంచి విడిపోయిన పోతనపల్లి కుసుమ, గౌరకల బాలక్రిష్ణతో పాటు మరి కొంత మంది మాతృ సంస్థలో చేరిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి సామ్రాజ్య వాద వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తీవ్రంగా చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ బాలక్రిష్ణ, కుసుమ నాయకత్వంలో ఉన్న విప్లవ శ్రేణులంతా మాతృసంస్థలో చేరుతున్నందుకు విప్లవ అభినందనలు తెలిపారు. అలాగే గౌరకల బాలక్రిష్ణ మాట్లాడుతూ గత మూడేళ్లుగా చంద్రన్న వర్గం న్యూడెమాక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శిగా వ్యవహరిస్తున్న వంకల మాధవరావు చేస్తున్న ఆర్థిక, అనైతిక అరాచకాలు భూదందాలు, భార్యభర్తల సెటిల్‌మెంట్లు వంటి వాటిపై గత మూడేళ్లుగా జిల్లా కమిటీలో చర్చకు పెట్టినప్పటికీ వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మాధవరావునే పార్టీ వెనకేసుకొచ్చిందని, మాధవరావును రక్షించడానికి చంద్రన్న వర్గం నాయకత్వం పూనుకోవడం దుర్మార్గపు విధానమని అన్నారు. ఇలాంటి విప్లవ వ్యతిరేక చర్యలను ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను విభేదిస్తూ ఆ పార్టీకి ఇటీవల ఇటీవల తనతో పాటు సభ్యులైన పోతనపల్లి కుసుమ, కుత్తుమ హైమావతి, ఆర్.మాధవరావుతో పాటు ఆ పార్టీకి సంబంధించి 6 యూనిట్ల కార్యకర్తలంతా మూకుమ్మడి రాజీనామాచేసి బయటకు వచ్చామని వివరించారు. ఆ తరువాత ఏకాభిప్రాయంతో మాతృసంస్థగా ఉన్న సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ పార్టీలో చేరామని తెలిపారు. పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ అమరుల పేరుచెప్పి సూదికొండలో రెండు ఎకరాల భూమిని మాధవరావు అక్క మద్దిల భారతమ్మకు కట్టబెట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల పంచుతామని కామ్రేడ్ పైల వాసుదేవరావు కాలనీ పేరు చెప్పి ప్రభుత్వం దగ్గర పొందిన భూమిలో 40 ఇళ్ల స్థలాలు మాధవరావు కుటుంబ సభ్యులు పేరు మీద చేసుకుంటూ మిగిలిన 15 ఇళ్ల స్థలాలను బయట వ్యక్తులకు అమ్మడానికి మాధవరావుకు ఏ కమ్యూనిస్టు పార్టీ నేర్పిందో ఆయనే వివరించాలని అన్నారు. అలాగే రామక్రిష్ణాపురం సర్వే నెం.148లో గల భూమి మాధవరావు అక్క పేరున చేయించడం ఇది ఏ కమ్యూనిస్టు సంప్రదాయమని ప్రశ్నించారు. కార్యక్రమంలో గౌరకల బాలక్రిష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాపాక మాధవరావు, కుత్తుం హేమమ్మ, సార జగన్, జె.అప్పయ్య, బర్ల గోపి, జానికమ్మ, కామేశ్వరరావులు పాల్గొన్నారు.

హరిశ్చంద్రపురం రైలు నిలయంలో గుణుపూర్, విశాఖ రైళ్లు నిలుపుదల చేయాలి

- బిజెపి రాజ్యసభ సభ్యులు జీవియల్‌కు వినతి పత్రం అందజేసిన మండల బిజెపి అధ్యక్షుడు

వివాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ రహదారికి అనుకొని నాలుగు మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న హరిశ్చంద్రపురం రైలు నిలయంలో గుణుపూర్ పాసింజర్, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని బిజేపి రాజ్యసభ సభ్యులు జి.వి.యల్. నరసింహరావుకు శనివారం శ్రీకాకుళం జిల్లా అరసవెల్లి సూర్యనారాయణ దేవస్థానంకు వచ్చిన ఆయనకు బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుపతిరావు వినతి పత్రం అందజేశారు. కోటబొమ్మాళి మండల పరిధిలోగల హరిశ్చంద్రపురం రైలు నిలయం ద్వారా టెక్కలి, కోటబొమ్మాళి, నరసన్నపేట, సారవకోట మండలాలకు చెందిన 100 గ్రామాలు నుంచి ప్రతిరోజు వేలాది మంది ప్రజలు రైలు మార్గం గుండా ప్రయాణం చేస్తారని, ఈ స్టేషన్ జాతీయ రహదారికి అనుకొని ఉన్నందున ప్రయాణీకులు ఈ స్టేషన్‌కు చేరుకోవడానికి సులువుగా చేరుకొవచ్చునన్నారు. ఇంతకు ముందు పలువురు రైల్వే అధికారులు ఈ స్టేషన్‌ను పరిశీలించి ఈ రైలు నిలపుటకు హామీ ఇచ్చినా. కానీ ఇప్పటి వరకు హామీ అమలు కాలేదని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే ఈ స్టేషన్‌లో ప్లైఓవర్ బ్రిడ్జి లేనందున ఒక ఫ్లాట్ ఫారం నుంచి మరో ఫ్లాట్ ఫారంకు వెళ్ళేందుకు ప్రయాణీకులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమరు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టికొని రైల్వే మంత్రిలో చర్చించి గుణుపూర్, విశాఖ రైలు నిలపుదలచేసి, ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని ప్రయాణీకులు, గ్రామస్థులు తరుపున విన్నవించు కుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు పూడి తిరుపతిరావు, ఉప్పాడ శ్యామలరావు తదితరులు ఉన్నారు.

అన్ని దానాలకన్నా అన్నదానం చాలా గొప్పది

సామాజిక కార్యకర్త సూరాడ దాసురాజు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మానవ జీవితంలో అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు (సామాజిక కార్యకర్త) అన్నారు. శనివారము డి.మరువాడలో శ్రీశ్రీశ్రీ దుర్గ శరన్నవరాత్రులు మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దంపతులకు దుర్గాదేవి భక్తులు, గ్రామ పెద్దలు శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా దాసురాజు మాట్లాడుతూ 2014 వ సంహత్సరం నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అన్నదాత సర్పంఛ్ సామాజిక కార్యకర్తగా సంతబొమ్మాళి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా, ఆపదలో ఉండే వ్యక్తులకు సహాయ సహకారాలు అందించడం తన నైజమని ఆయన పేర్కొన్నారు. సంతబొమ్మళి మండలమే కాకుండా ఇతర మండలాలకు చెందిన పేద వ్యక్తులకు, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన చెప్పారు. సుమారు ఏడు వందల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మరువాడ పంచాయతీ చుట్టుపక్కల ప్రజలు కూడా ఈ అన్నదాన కార్యక్రమాలు పాలుపంచుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరాడ కొర్లయ్య, గ్రామ పెద్దలు గంట లోకేష్, సూరాడ పున్నయ్య, సూరాడబాలకృష్ణ, అనుపల్లి ధనరాజ్, సూరాడ అప్పలస్వామి, చొడిపిల్లి . నీలయ్య, డిల్లీశ్వరి, నాగమణి, సూరాడ ఉత్తరమ్మ, చొక్కార .సుభద్ర ,మురబంద గారమ్మ తదితరులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నకారులను ప్రజలు క్షమించరు

న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల

విశాలాంధ్ర-పలాస : విచ్ఛన్నకారులను ప్రజలు క్షమించరని, తాను చేసిన అవినీతి అరాచకాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని, గౌరకల బాలక్రిష్ణ సిద్ధం కావాలని న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవ రావు అన్నారు. శనివారం పలాసలో గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలక్రిష్ణ అరాచకుడని, నిర్మాణ విచ్ఛన్నకారుడని అన్నారు. బాలక్రిష్ణకు 20 ఎకరాల ఆస్తి ఉందని, తాము నిరూపిస్తామని, అది పేదప్రజలకు పంచడానికి సిద్దంగా ఉన్నావని ప్రశ్నించారు. తన తండ్రి ద్వారా 90సెంట్లు భూమి మాత్రమే వారసత్వంగా తనకు వచ్చిందని, అంతకు మించి ఉంటే ప్రజలకు పంచేందుకు సిద్దంగా ఉన్నానని సవాల్ విసిరారు. పార్టీ పేరు చెప్పుకొని రియల్ ఎస్టేట్ పేరుతో స్థలాలను అక్రమించుకున్న బాలక్రిష్ణ అని ఆరోపించారు. 18 నెలల క్రితం పార్టీలోకి వచ్చిన కుసుమ దివాలా కోరుతనంతో పాలక వర్గాలతో పెనవేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. పార్టీకి తెలియకుండా సెటిల్ మెంట్లు చేస్తూ ఆడ పిల్లలకు దండుగలు వేయడం నిజం కాదా అని అన్నారు. బొడ్డపాడు గ్రామంలో కుల సంఘంలో ఉన్న కుల కమ్యూనిస్టువి నీవని పార్టీలు మారినప్పుడే ఆమె నైతికత ప్రజలకు అర్థమైందని అన్నారు. విప్లవ రాజకీయ సంస్థల్లో పని చేసే వారు రాజకీయ సిద్ధాంతాలకు నిర్మాణానికి కట్టుబడి ఉంటారని, పార్టీలోగాని, వ్యక్తిగతంగా నిర్మాణ పరంగా సమస్యలు ఎమైనా ఉంటే చర్చించుకుంటా రని, కేంద్రీకుల ప్రజాస్వామిక సూత్రాలకు కట్టుబడి ఉండాలన్నారు. గత ఏడాది కాలంగా బాలక్రిష్ణ, కుసుమ, హేమా, మాధవరావులు పార్టీలో ఉంటూ పార్టీ నిర్మాణ విషయాలు అంతర్గత విషయాలు చేరవేస్తున్నారని ఆరోపించారు. వారి నిజస్వరూపం ఈ రోజు బయట పడిందని, దీనిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు గ్రహించాలన్నారు. సమావేశంలో జుత్తు వీరాస్వామి, భీమారావు, పాపయ్య, కూర్మారావు, ఈశ్వరమ్మ, వినోద్, సోమేష్, సోమేశ్వరరావులు పాల్గొన్నారు.

దళిత సామాజికవర్గం అభ్యున్నతే వైసీపీ లక్ష్యం

- అన్నిరంగాల్లోనూ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలి
- ఎస్సీ సామాజిక భవనం శంకుస్థాపనలో సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: దళిత సామాజిక వర్గం అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని స్థానిక శాసనసభ్యులు, ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మున్సి పాలిటీ పరిధిలో సుమారు 23 లక్షల నిధులతో మెట్టక్కివలసలో ఎస్సీ సామాజిక భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభాపతి తమ్మినేని మాట్లాడుతూ వైయస్సార్సీపీ లోనే దళిత డిఎన్ఏ ఉందన్నారు. రాజకీయ సాధికారికలో భాగంగా ఒక ప్రణాళిక బద్ధంగా సీఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. దళిత సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఎదగా ల్సిన ఆవశ్యకత గుర్తు ఎరిగిన ప్రభుత్వం వైసీపీ దే అన్నారు. ఇటు పార్టీ పరంగాను, అటు ప్రభుత్వ పరంగాను జగన్మోహన్ రెడ్డికి, దళిత సామాజిక వర్గం యావత్తు వెన్నంటిగా నిలుస్తున్నారన్నారు. గతంలో పాలించిన రాజకీయ పార్టీలు దళిత వర్గాల అభివృద్ధి గురించి కేవలం మాటలు మాత్రమే చెప్పాయి తప్ప, వారి అభ్యున్నతి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు. దళితులను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు నిబద్ద తతో చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవు తున్నాయని అన్నారు. చదువుపరంగా కానీ, ఉపాధిపరంగా కానీ, ఇంగ్లీష్ మీడియం చదువుల పరంగా కానీ అన్ని విధాల దళితు ల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ రవి సుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహే శ్వరరావు, బోర చిన్నమ నాయుడు, దుంపల శ్యామలరావు, జె.కె.వెంకబాబు, పొడుగు శ్రీను, పొన్నాడ చిన్నారావు, సాధు చిరంజీవి చిన్నారావు, విజయ్,రవికాంత్, సంపదరావు రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ న్యాయవాది

విశాలాంధ్ర-కవిటి: ఏలూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,ప్రముఖ న్యాయవాది చలం దంపతులు కవిటి శ్రీ చింతామణి అమ్మవారినీ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చలం దంపతులకు ఉషోదయ యువజన సంఘం వారు సాలువాతో సత్కరించి అమ్మవారి చిత్ర పటం జ్ఞపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ యువజన సంఘ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పాండవ చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, న్యాయవాదులు తమరాల జయరాం, బల్లెడ చక్రవర్తి, కమిటీ సభ్యులు బెండాలం రంగారావు, పందిరి చిన్నారావు, భావన రవి, పోల్లాయి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదవాడికి వైద్యం తిలక్

విశాలాంధ్ర-నందిగాం : మండలం రథజన బొడ్డపాడు గ్రామంలో సర్పంచ్ బొడ్డపాటి శశిరేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం మండల ఎంపీపీ నరకూరు శ్రీరామ్‌మూర్తితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాధలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. పల్లెల్లో ఇంటింటికి వైద్యలను పంపించి పేదవాడి ఆరోగ్యం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ ధనలక్ష్మి, వైద్యాధికారులు అనిత, అంజలి, సర్పంచ్ తమిరే రాజు, పంచాయతీలోని వైయస్సార్సీపి నాయకులు, వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సెక్రెటరీ, వాలంటీర్లు పాల్గొన్నారు.

చిట్టివలస పంచాయతీలో గ్రామాలకు సిసి, బిటి రోడ్లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం చిట్టివలస పంచాయతీలో ఎన్నో ఎళ్లుగా రహదారికి నోచుకొకపోవడంతో ఈ పంచాయతీ ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఈ పంచాయతీ సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ ఈ విషయం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణిల దృష్టికి తీసుకువెళ్ళటంతో వారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేసి రూ. 1కోటి 29లక్షలుతో జాతీయ రహదారి సుబ్బారావుపేట నుంచి చవితిపేట వరకు సీసీ, బీటి రోడ్డు, చవితిపేట జంక్షన్‌నుంచి భగీరథపురం మీదుగా నిమ్మాడవరకు రూ. 1కోటి 20లక్షలు, అలాగే తులసిపేట నుంచి చిట్టివలస గ్రామం వరకు రూ. 80లక్షల వ్యయంతో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, రోడ్లు నిర్మాణం చేయటంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, సర్పంచ్‌కు, ముఖ్యమంత్రి, దువ్వాడ వాణి, దువ&ఆవడ శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్వగ్రామం నిమ్మాడ గ్రామ ఇలాకాలో ఉన్న చిట్టివలస పంచాయతీకి ఇన్నేళ్లుగా రోడ్డులు వేయకపోవడం వారు ఎంతో అభివృద్ధి చేశారో ఈ పంచాయతీకి చూస్తే అర్థమవుతుందని సర్పంచ్ వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణికి చిట్టివలస పంచాయతీ ప్రజలు ఘనంగా సన్మానించారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పలాస: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలో సువ్వలరేవులో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి రోగులను గుర్తించి ఈ పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరంలో ఆయా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. అనంతరం వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో ఈశ్వరమ్మ, డిప్యూటీ తహశీల్దార్ గిరి, సర్పంచ్ యజ్ఞార, ఉపసర్పంచ్ దేవా, ఎంపిటిసిలు శ్రీరామ్మూర్తి, రామక్రిష్ణ, గ్రామ బెహరా నీలంబర్, వార్డు నెంబరు త్రినాద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: జిల్లా ఎఫ్.టి.సి కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ భాగంలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ డి.పి.ఎం రేవతి అధ్యక్షతన జిల్లాస్థాయిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో రైతులతో మరింత ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యేలా చేయవలసిన అవసరం సిబ్బందికి ఉందని అన్నారు. అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల తగిన ప్రోత్సాహాన్ని అందించాలని తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ విభాగం రీజనల్ అధికారులు తిమాటిక్ లీడ్ ప్రకాష్, టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు సిబ్బంది అందరికీ ఈ నెలలో చేసినటువంటి ప్రకృతి వ్యవసాయ విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే రానున్న రోజులలో రైతులతో మోడల్స్ విధానంలో ప్రధానంగా ఆదాయం వచ్చేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.పి.యం ధనుంజయ్, సిబ్బంది ఎస్.ఎఫ్.ఎస్ శివకృష్ణ, శ్రీనివాస్, గోవిందరెడ్డి, శివాజీ మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా ముఖ్య నాయకులను కలిసిన జడ్పిటిసి వసంత రెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాల వసంతారెడ్డి వైకాపా ముఖ్య నాయకులును కలిశారు. విజయ సాయిరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, కాయపు వెంకటరెడ్డి తో పలువురు ప్రముఖులను కలిశారు రాష్ట్రంలో ఉన్న రెడ్డికుల సంఘ నాయకులతో కలిసి ముఖ్య నాయకులను సన్మానం చేశారు.

బోరుభద్రలో జంగిల్ క్లియరెన్స్ పనులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర పంచాయతీలో ఆంజనేయస్వామి దేవాలయంవద్ద జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమా లను చేపట్టారు. స్థానిక సర్పంచ్ బసకల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో రహదారులకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ను తొలగించే చర్యలు చేపట్టారు. గత కొంతరోజులు నుంచి ఆ స్థలంలో జంగిల్ పేరుకుపోవడంతో సర్పంచ్ స్పందించి జంగిల్‌ను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వైకాపా నాయకులు బసకల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

గోకర్ణపల్లిలో పింఛన్లు అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర-పొందూరు : ఇటీవల కాలంలో అన్నార్హులకు పింఛన్ల మంజూరనట్లు గోరింట మాజీ సర్పంచ్ సిహెచ్ కృష్ణ బాసుదేవరావు జిల్లా కేంద్రంలో చదరంలో ఫిర్యాదు చేయడంతో జెసి ఆదేశాల మేరకు ఎంపీడీవో సిపాన హరిహరరావు, ఈఓఆర్డి సింహాచలం, సర్పంచ్ చింతాడ లక్ష్మి, ఫిర్యాదుదారుల చింతాడ కృష్ణ వాసుదేవరావుల సమక్షంలో విచారణ జరిపారు. పింఛన్ పొందుతున్న వారి ఆధార్ కార్డులను వయస్సు ట్యాంపరింగ్ చేసి తక్కువ వయసు ఉన్న వ్యక్తులు 60 ఏళ్ల పైబడినట్లు చూపించి లబ్ధి పొందుతున్నారన్న ఫిర్యాదు వెల్లడించడంతో లబ్ధిదారుల ఆధార్ కార్డును పరిశీలించారు సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని అధికారులు వెల్లడించారు.

రాష్ట్ర సుస్థిర సుబిక్ష పాలన జగన్నకే సాధ్యం : స్పీకర్

విశాలాంధ్ర-పొందూరు: రాష్టంలో సుస్థిర సుభిక్షపాలనకు జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం స్పష్టంచేశారు. శనివారం పొందూరు మండలం రాపాక పంచాయతి పరిధిలోని రాపాక మరియు వావిలిపల్లిపేట గ్రామలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు అందిన ప్రభుత్వ లబ్దిని సచివాలయ సిబ్బంది తో కలసి వివరించారు.ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందక పోతే గ్రామ సచివాలయం ను సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పలువురు అపరిష్కారం కాని సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.సంబంధిత అధికారులు తో మాట్లాడి అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ఆశీర్వదించేందుకు అఖిలాంధ్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని,కలిగే ప్రయోజనాలను వివరించే బాధ్యత ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త పై ఉందన్నారు. గత నాలుగు ఏళ్లలో మండలం లో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు ఈ కార్యక్రమం దోహద పడిందన్నారు. పథకాల అమలులో మరింత సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడమే లక్ష్యంగా 'గడప గడప కు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన, చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్దిదారునికి కూడా పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని వారి నుంచే తెలుసుకునే ప్రయత్నం చేయడం గొప్ప విషయం అన్నారు. సీఎం జగన్ అహర్నిశలు కృషి చేయడం అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి సకాలంలో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, స్థానిక సర్పంచ్ కొంచాడ గిరి, స్థానిక నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, వైస్ ఎంపీపీ ప్రతినిధి వందన సూరపు నాయుడు, ఎంపిటిసి రమణమ్మ, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పాముకాటు వైద్య నిర్లక్ష్యంపై విచారణ

విశాలాంధ్ర-పొందూరు: మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో వైద్యం అందించ డంలో నిర్లక్ష్యంపై డీసీహెచ్ జె. బాస్కరరావు ఆదేశాల మేరకు శనివారం ఆసుపత్రిలో నరసన్న పేటకు చెందిన సామాజిక ఆసుపత్రి సివిల్సర్జన్ డాక్టర్ శ్రీనుబాబు ఆసుపత్రిలో శాఖా పరమైన విచారణ నిర్వహించారు. గత నెల 16 వ తేదీన జి. సిగడాం మండలం చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన కొల్లి నారాయణరావు (55)కు పాముకాటు వేసింది. కుటుంబసభ్యులు బాదితుడిని పొందూరు సామాజిక ఆసుపత్రికి మధ్యాహ్నం తీసుకువచ్చారు. ఆసుపత్రిలో గంటసేపు సాధారణ వైద్యం అందించిన సిబ్బంది కనీసం పాముకాటుకు వేసే యాంటీ వీనం ఇంజక్షను వేయకుండా పంపించివేయడంతో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. దీంతో సిబ్బంది నిర్లక్ష్యంపై మృతుని బంధువులు శ్రీకాకుళం ఉన్నతాదికాదులకు ఫిర్యాదు చేశారు. దీని పై జీని హెచ్ భాస్కరరావు ప్రాధమిక విచారణ జరిపారు. ఈ విచారణలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించడంతో పాటు గతంలోను గోకర్ణపల్లి పంచాయతీ రంగనాథపేట గ్రామానికి చెందిన పాముకాటు బాదితుని విషయంలోనే ఇదేవిధమైన నిర్లక్ష్యం. ఎస్ఎన్ఎలతో ఇంజక్షన్లు చేయించడం వంటి విషయాలు వెలుగులోకి రావడంతో విచారణకు ఆదేశించారు. శనివారం సివిల్ సర్జన్ శ్రీనుబాబు సమగ్ర విచారణ జరిపారు. సంఘటన సమయంలో ఉన్న సిబ్బందిని మృతుని బంధుల సమక్షంలో వారి ఆరోపణలపైనా. సిబ్బంది. ఆసుపత్రిపై వస్తున్న ఇతర ఆరోపణలు పై విచారణ జరిపి మృతుని బందువులనుంచి స్టేట్మెంటును లిఖితపూర్వకం గా తీసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు, వైద్యశాఖ ఉన్నతాధికారులకు పం పిస్తున్నట్లు చెప్పారు. ఈ విచారణలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్లోస్, వైద్యులు: డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రతిభ ఉన్నారు.

స్వంత డబ్బులతో వంశధార కాలువల్లో గుర్రపు డెక్కల తొలగింపు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చంనాయుడు ఆదేశాలమేరకు, సంతబొమ్మాళి పంచాయితీలో కల లక్ష్మీపురం 39ఆర్ మేజర్ వంశధార కాలువలో, రెండు కిలోమీటర్ల మేర గుర్రపు డెక్కలను తన స్వంత డబ్బులుతో తొలగించినట్లు, తంగి రమణమూర్తి. తెలిపారు. గుర్రపు డెక్కనుతొలగించి దిగువ రైతులకు నీరందాలనే దృడ సంకల్పంతో గుర్రపు డెక్కతీయడం జరిగిందని ఆయన తెలిపారు.

జగన్‌ను నమ్మే పరిస్థితిలో జనం లేరు

- బాబుతో నేను కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను గాలికి వదిలివేసి ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాధింపుతో కేసులు పెడుతూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలివేశారని, కావున రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే స్థితిలో లేరని మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, కామేశ్వరరావులు అన్నారు. శనివారం మండలంలోగల తర్లిపేట పంచాయతీలో మండల టీడీపీ నాయకులంతా కలిసి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు గురిచేయడం చాలా బాధాకరమైన చర్య అని వారు మండి పడ్డారు. చంద్రబాబు నాయుడు అనారోగ్యంగా దెబ్బతీసేందుకే జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక చర్మ సమస్య వలన వేడినీళ్ళు అందించాలని ప్రభుత్వాన్ని అడిగినా పట్టించుకోరా అని మండి పడ్డారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును ఇలా ఇబ్బందులకు గురిచేయడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలో అన్ని వీధుల్లో తిరుగతూ చంద్రబాబు పై పెట్టిక అక్రమ కేసులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, రెడ్డి అప్పన్న, ఎస్, శ్రీనివాసరావు, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, శిమ్మ సింహాచలం, వాన లక్ష్మి, కొర్రాయి మల్లేసు, పైల తవిటయ్య, కోరాడ గోవిందరావు, శిమ్మ నారాయణరావు, సర్పంచ్ ఓడరేవు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవన ప్రమాణాల మెరుగుకు స్త్రీనిధి రుణాలు : ఏజీఎం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పర్చుకోడానికి స్త్రీనిధి రుణాలు అందిస్తున్నట్లు ఎజీఎం వి. సత్యనారాయణ అన్నారు. శనివారం మహిళ సమాఖ్య భవనంలో విలేకరులతో మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రుణలక్ష్మి పథకం కింద జిల్లాలో రూ. 167 కోట్లు అందించాలనేది లక్ష్యం అన్నారు. ఇప్పటి వరకు రూ. 99.15 కోట్లు అందించామని తెలిపారు. వ్యవసాయం, కులవృత్తులు, చిరువ్యాపారులకు రుణం అందించాలనే లక్ష్యంతో బ్యాంకులు అందించే రుణాలతో సంబంధం లేకుండా సప్లమెంటరీగా స్త్రీనిధి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి లావాదేవీలు అన్నీ సాంకేతిక పరిజ్ఞానంతోనే జరుగుతాయని, ఎటువంటి దుర్వినియోగంనకు అవకాశం లేకుండా పక్కాగా అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. తిరిగి చెల్లింపులు సక్రమంగా ఉండే గ్రామైక్య సంఘాలకు రూ. 5 లక్షలు నుండి రూ. 10 లక్షలు వరకు అందిస్తామని అన్నారు. ఈ మొత్తం గ్రూపు సభ్యులు అందరూ పంచుకోవడం కాకుండా వ్యాపార సంబంధం కలిగిన యూనిట్ లకు ప్రోత్సహించి వారి ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ కె. రాము, ఏపిఎం కోడూరు జాంబవతి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయాలి

ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి : ఈనెల 26 తేదీ న ఇచ్ఛాపురం లో జరగబోవు సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయాలని ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు శనివారం నెలవంక గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర కు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా అధ్యక్షుడు దువ్వ క్రిష్ణారెడ్డి, కవిటి సర్పంచ్ పూడి లక్షణరావు, సర్పంచ్ ప్రతినిధి దుర్గాశి మోహన్ కుమార్ రెడ్డి, ఏ ఎం సి వైస్ ఛైర్మన్ యలమంచి నీలయ్య, పులకల శ్రీరాములు, మామిడి సంతోష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిపిఎస్ విధానం అమలుచెయ్యడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా సిపిఎస్ ఉద్యోగులతో జిపిఎస్ అమలును నిరసిస్తూ నేడు కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు మెండ. రామారావు మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప వేరే ప్రత్యామ్నాయం మాకొద్దని, ప్రస్తుత సీఎం ఎన్నికలకు ముందు మేము వస్తె తప్పనిసరిగా ఓపిఎస్ అమలు చేస్తామని మాట ఇచ్చి మా మద్దతు తో గెలిచి, ఇప్పుడు మా గొంతు కోసే జిపిఎస్ విధానం తీసుకురావడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. హామీ ఇవ్వని రాజస్థాన్, జార్ఖండ్, చత్తిస్ గడ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ నందు ఓపిఎస్ విధానం అమలులో ఉందన్నారు. మన రాష్ట్రంలో ఓపిఎస్ సాధన కోసం ఏపీసీపీఎస్ఈఏ అలుపెరగని పోరాటాలు చేస్తూ వస్తుందని, ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులందరు జిపిఎస్ విధానం అమలు చెయ్యడాన్ని ముక్త కంఠంతో నిరసన తెలిజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు శరత్, స్టేట్ కౌన్సిలర్ వి.వి.రాజు, సోనీ కిరణ్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలం లోని కపాసుకుద్ది గ్రామ పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని అన్నారు. రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ కాయ దమయంతి భీంసేన్, ఏఎంసీ వైస్ చైర్మన్ నీలయ్య,మాజీ పిఎస్ సిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, మామిడి సంతోష్, పిన్నింటి జైరాం, ఎన్ని అశోక్, వైద్యులు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొఠారి చండి అమ్మవారిని దర్శించుకున్న ఒరిస్సా ఎంపీ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం పంచాయతీ వింధ్యగిరి గ్రామంలోని కొఠారిచండీ అమ్మవారిని ఒరిస్సా రాష్ట్రం బరంపురం ఎంపీ చంద్రశేఖర్ సాహు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ పాడి,స్థానిక ఎంపిటిసి సభ్యులు సనపల కృష్ణారావు,గ్రామస్తులు బరంపురం ఎంపీ చంద్రశేఖర్ సాహు కి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొఠారిచండి అమ్మవారి గుడి దగ్గరికి పెండింగ్లో ఉన్న రోడ్డును బరంపురం ఎంపీ నిధులతో పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఢిల్లీబాబు, సింహాచలం రౌలో, ఆనంద్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయం

డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబరు లక్ష్మణ్

విశాలాంధ్ర-మందస : నవ్యాంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యప్రదేశ్‌గా మార్చా లన్నదే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ధ్యేయమని డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్, ఎంపిపి డొక్కరి దానయ్యలు అన్నారు. శనివారం మండలం బేతాళపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాడు ప్రపంచ దేశాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా అతిభయంకరమైన కరోనా కష్ట కాలంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల సిబ్బంది మరియు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించారని గుర్తు చేశారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో గల ప్రతి పల్లెను ఆరోగ్య కార్యకర్తలు పర్యటించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఉద్యానంలో పట్టి పీడిస్తున్న కిడ్నీ మహమ్మరిని శాశ్వితంగా పరిష్కారం చూపించడానికి పలాసలో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి కావచ్చిందని, త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సిద్దం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో తిరుమలరావు, డాక్టర్ సంపత్, కార్యదర్శి కూర్మారావు, ఎంపిటిసి సూరాడ వాసు, సచివాలయ కన్వీనరు జుత్తు పాపారావు, ఎ.మనోజ్, జుత్తు నారాయణ, పులారి కూర్మారావు, దట్టి వైకుంఠరావు, టి.అప్పలస్వామి, ఎం.రుషిలు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గలో సెల్‌ఫోన్ చోరీ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పారిశ్రామిక వాడ జీడిపప్పు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరం శనివారం ఖరీదైన సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఉదయం పనులు ముగించుకొని ఇంటి లోపలకు వెళ్లే క్రమంలో ఆయన సెల్‌ఫోన్ వాహనంపైన పెట్టి గపడ వద్దకు వెళ్లే సరికి ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై పడిపోతున్నట్లు నటించాడు. మరోవ్యక్తి పడిపోతున్నాడని కేకలు వేయ డంతో రామేశ్వరం ఆయనను పైకి లేపేందుకు ప్రయత్నించగా కేకలు వేసిన వ్యక్తి కూడా వచ్చి ఆయనను పైకి ఎత్తారు. ఈ క్రమంలో రామేశ్వరం చెందిన సెల్ ఫోన్ ద్విచక్రవాహనంపైన కనిపించలేదు. వారిపై అనుమానంతో ప్రశ్నించే సరికి పలాయనం చిత్తగించారు. దీనికి సంబంధించిన వీడియో పొరుగునే ఉన్న ఓ షాపులో ఉన్న సిసి కెమేరాలో నిక్షిప్తమయ్యాయి. అందులో ఇద్దరు దొంగలు ఏవిధంగా వచ్చింది, వారు ఏ విధంగా దొంగతనం చేసారో స్పష్టంగా ఉంది. ఇదిలా ఉండగా ఇటువంటి దొంగతనాలు మూడు నెలల వ్యవధిలో మొత్తం నాలుగు ఒక్క పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లోనే జరిగాయి.విశాలాంధ్ర విలేకరి డి. మహరణ ఫోన్ కూడా ఇదే విధంగా దొంగ తనం జరిగింది. ఆ ఇద్దరు వ్యక్తుల వయసు 30 నుంచి 35 సంవత్సరాల వయసు మధ్య ఉంటుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇటువంటి దొంగతనాలకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టంగా చర్యలు తీసుకోవడానికి యాప్ ను ప్రవేశపెట్టింది. అందులో రామేశ్వరం సెల్ ఫోన్ కు సంబంధించి చోరీని ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తరచూ జరుగుతున్న సెల్ ఫోన్ దొంగలపై గట్టి నిఘా పెట్టి వారి ఆగడాలకు అరికట్టాలని బాధితులు కోరుతున్నారు.

త్రిపుర సుందరి అవతారంలో దుర్గమ్మ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీశ్రీశ్రీ దుర్గా మహాలక్ష్మి దేవాలయం బాకర్స్‌పేటలో ఏడవరోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో శ్రీ దుర్గా మహాలక్ష్మి దేవి అమ్మవారికి విశేషమైన అలంకరణలో సామూహిక కుంకుమార్చనలు లలిత త్రిపుర సుందరి దేవికి విశేషమైన అర్చనలు అభిషేకాలు జరిగాయి. ఉత్సవమూర్తులకు సుగంధ ద్రవ్యాలతో క్షీరాభిషేకం సామూహిక లలిత త్రిపుర సుందరి కుంకుమార్చనలు నిర్వహించారు. చుట్టుపక్క గ్రామాల నుంచి మరియు కాలనీ నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక కుంకుమార్చనలు, లలిత త్రిపుర సుందరి సహస్రనామావళి పూజ జరిపించుకున్నారు. గారెలు, తేనె నైవేద్యం పెట్టడం జరిగింది. లలిత త్రిపుర సుందరి హెూమం తో పాటు, సంపుటిత సహిత దుర్గా హెూమం, సప్తశతి పారాయణ సప్తశతి హెూమం జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు తెన్నేటి సునీల్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు మండల మన్మథరావు, సొంగలు గణేష్, శ్యాంసుందర్, నీలం రాజు, మహిళా మండల్ సభ్యులు పద్మ, రవళి, కళ్యాణి, శ్రీ లక్ష్మీ, స్వప్న, మేనక తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష

రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు రక్ష అని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం మేఘవరం పంచాయతీ లో సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంత రెడ్డి, ఎంపిటిసి సూరాడ రాజారావు, జిల్లా మత్స్య కార సహకార సంఘం డైరెక్టర్ సూరాడ జోగారావు, మరువాడ పంచాయతీ వైసీపీ ఇంఛార్జి గంట ఈశ్వర రావు, సచివాలయం కన్వీనర్ లు పరపటి రవీందర్ నాద్ రెడ్డి, గంట కుమార్, మేఘవరం పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ వైసీపీసీనియర్ నాయకులు పరపటి మేనకేతన రెడ్డి, ఎంపిడిఓ సి.హెచ్. ప్రేమ లీల, డి.టి. ప్రవీణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అవని , కార్యదర్శి కె.విద్యా, ,సచివాలయం సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

లలిత త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగములో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా 7వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో శ్రీ వారాహి దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. మొట్టమొదటిగా లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలిత సహస్ర కుంకుమార్చనతో ప్రజలకు మేలు జరగాలని పూజలు చేయడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ తెలిపారు.

రాడ కుటుంబానికి సిరిపురం పరామర్శ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కడుంగ్రామానికి చెందిన బూరాడ వరాహాలునాయుడు ఇటీవల మృతిచెందారు. ఈ యన కుటుంబాన్ని ప్రముఖ విద్యావేత్త పాతపట్నం నియోజక వర్గ నాయుకులు సిరిపురం తేజేశ్వర్ రావు శనివారం పరామర్శించారు.దివంగత వరహాలు నాయుడు చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. ఆయన. వెంట కడుం మాజీ సర్పంచ్ వలరౌతి ధర్మారావు ఉన్నారు.